ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 16.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కొనసాగుతున్నాయి. నిండుకుండల్లా మారడంతో పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీరు దిగువకు వదులుతున్నారు.

2. భారీ వర్షాల నేపధ్యంలో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆయన ఈరోజు వివిధ శాఖల అధికారులతో పరిస్థితిపై సమీక్షించారు.

3. రాష్ట్రంలో రేపు సాయంత్రం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ ఏడు జిల్లాల్లో రెడ్ అలర్ట్, 8 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

4. ఈరోజు కృష్ణాష్టమి పర్వదినాన్ని రాష్ట్ర వ్యాప్తంగా భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు.

**జలాశయాలకు వరద నీరు**

భారీ వర్షాలకు రాష్ట్రంలోని వాగులు ,వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి . శ్రీశైలం జలాశయానికి వరద నీరు చేరడంతో నాలుగు గేట్లను పది అడుగు మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. కుడి,ఎడమ కాలువ గట్లపై విద్యుదుత్పత్తి కొనసాగుతోంది. నాగార్జునసాగర్

14 గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నారు . హైదరాబాద్ శివారు  హిమాయత్ సాగర్ లో నీటిమట్లం క్రమంగా పెరుగుతోంది . మూడు గేట్లు ఎత్తి నీరు వదులుతున్నారు . మూసీ పరీవాహక ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు . ఉస్మాన్ సాగర్ కు కూడా వరద పెరుగుతోంది.

డెస్క్

**భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాద్రి జిల్లాలో ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నీటి మ క్రమంగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం 26.7 అడుగుల ఎత్తులో ప్రవహిస్తోంది. కిన్నెరసాని ప్రాజెక్టుకు కూడా వరద నీరు వస్తోంది. ఆ జలాశం పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా.. కడపటి సమాచారం ఆ సమయానికి 405 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు ఒక గేట తెరిచి నీటిని దిగువకు వదులుతున్నారు.

**పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం**

**కొమరం భీం ప్రాజెక్ట్**

ఆసిఫాబాద్ జిల్లా  అడ కొమరం భీం ప్రాజెక్ట్, వట్టివాగు ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. కొమరం భీం ప్రాజెక్టు సామర్థ్యం 243 మీటర్లు కాగా ప్రస్తుతం 237.10 మీటర్లకు చేరింది . వట్టివాగు ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో చుట్టు పక్కల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే , ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అధికారులను, ప్రజలను అప్రమత్తం చేశారు.

పీటీసీ..ఆసిఫాబాద్

వర్షం- మంచిర్యాల జిల్లా...

మంచిర్యాల జిల్లాలో వర్షాలకు మంచిర్యాల పట్టణం , చెన్నూరు, కోటపల్లి, లక్షటిపేట లలో ఇళ్లలోకి వరద నీరు చేరడం తో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కడెం ప్రాజెక్టు 17 గేట్లు ఎత్తి లక్ష 50 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతోంది. ఏ సమయం లోనైనా గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున్న తీరప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. కోటపల్లి మండలంలోని నక్కలపల్లి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

పీటీసీ, మంచిర్యాల

**వర్షం-రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్లంపల్లి నుంచి నంది , గాయత్రి పంప్ హౌస్ ల ద్వారా శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరులోకి వరద కాలువ నుంచి నీటిని ఎత్తిపోస్తున్నారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అధికారులు సూచించారు.

పీటీసీ....రాజన్న సిరిసిల్ల

**CM-భారీ వర్షాలు:**

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు , సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆయన ఈ ఉదయం పరిస్థితిని సమీక్షించారు. నిజామాబాద్ , సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలతో వర్ష ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో జాతీయ , రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలను ముందస్తుగా మోహరించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వాగులు , వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని , లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను

ఆదేశించారు. రిజర్వాయర్లు , చెరువులు, కుంటల నీటి మట్టాన్ని నీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఇలా ఉండగా, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ఈ ఉదయం నుంచి అతి భారీ వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్ జిల్లా తాంసీ వద్ద అత్యధికంగా 167 MM వర్షపాతం నమోదు కాగా, మంచిర్యాల జిల్లా కన్నేపల్లి వద్ద 140 MM వర్షపాతం నమోదింది. కాగా ఉత్తర తెలంగాణా జిల్లాలలో ఉదయం నుంచి పలు చోట్ల భారీ వర్షపాతం కురుస్తోంది.

-------MSL

**వర్షం-జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో కురుస్తున్న వర్షంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ముందు వర్షం నీరు నిలువడం తో దేవాలయ దర్శనానికి వచ్చిన భక్తులు ఇబ్బందుల పాలవుతున్నారు. ధర్మపురి కాశెట్టి వాడ లో పాత ఇల్లు వర్షానికి కూలి పోయింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

పీటీసీ, జగిత్యాల జిల్లా

**వర్షం-మెదక్**

మెదక్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత 24 గంటల వ్యవధిలో నర్సాపూర్ నియోజకవర్గంలోని శివంపేటలో అత్యధికంగా 28.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

పీటీసీ....మెదక్

**వాతావరణం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో ఈరోజు, రేపు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ

జిల్లాలకు ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేసింది. రేపు ఈ జిల్లాలతో పాటు మరికొన్ని జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో ఇప్పటికే వర్షం పడుతోంది . అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటికి రావాలని అధికారులు సూచిస్తున్నారు.

డెస్క్

**ఉప రాష్ట్రపతి అభ్యర్థి**

ఎన్డీఏ కూటమి తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసేందుకు భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ పార్టీ రేపు ఢిల్లీలో సమావేశమవుతుంది . ఆ పదవికి నామినేషన్ల దాఖలు కు ఈనెల 21తో గడువు ముగుస్తుంది . కాగా, కూటమి తరపున అభ్యర్థి ఎంపిక అధికారాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగించారు.

డెస్క్

**సర్వాయి పాపన్న**

పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఎల్లుండి రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తారు. 32 జిల్లాల్లో అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే అదేశాలు జారీ చేయడంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి . హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయదేవి తెలిపారు.

డెస్క్

**వనపర్తి**

వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం చురుగ్గా అమలు జరుగుతోందని , జిల్లా రాష్ట్రంలో 10 వ స్థానంలో నిలిచిందని గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విటోబా తెలిపారు. దీనిపై ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

సౌండ్ బైట్: గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, విటోబా

పిటిసి, వనపర్తి

**వివేక్ - సౌండ్ బైట్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేసిందని , ఆర్థిక పరిస్థితి చేస్తోందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. అర్హులైన వారందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తోందని , అయితే ఇళ్లు నిర్మించుకునే స్థోమత లేని వారికి పార్టీ శ్రేణులు సహాయం చేయాలని సూచించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరులో గత రాత్రి ఆయన మాట్లాడుతూ...

**బైట్ ... మంత్రి, వివేక్**

**పిటిసి, మంచిర్యాల**

**కృష్ణాష్టమి**

దేశ వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. ఆలయాలు, ప్రత్యేకించి కృష్ణ మందిరాలు భక్తులతో రద్దీగా మారాయి. హైదారబాద్ లోని ఇస్కాన్ ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

డెస్క్

**కృష్ణాష్టమి-భద్రాద్రి**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుస సెలవుల నేపథ్యంలో దైవదర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో భద్రాచలం వస్తున్నారు. స్వామి వారి ఉచిత దర్శనానికి గంటకు పైగా సమయం పడుతోంది.

పీటీసీ, భద్రాద్రి

**కృష్ణాష్టమి-రాజన్న**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆలయాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు సిరిసిల్లలోని అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

పీటీసీ, రాజన్న సిరిసిల్ల